# అమ్మ మా(బా)ట

"కొత్త కాపురం! అమ్మాయికేమీ చేతగాదు! నాల్రోజుల్లో అన్నీ సెటిల్ చేసి మరీ వస్తాను."

బట్టలవీ సర్దుకుంటూ అంది సుశీల తల్లి సీతమ్మతో.

"అక్కడి వాతావరణం అమ్మాయికి కొత్త. పిల్ల కాస్త బెంగపడకుండా నాల్రోజులు కాకుంటే మరో నాల్రోజు లుండిరా!" మనవరాలి తల నిమురుతూ అంది సీతమ్మ.

"అమ్మమ్మా..."

"ఏమమ్మా ?"

"నాతోపాటు నువ్వు రావే!"

"నాకేం చేతనవును కీళ్లనొప్పులూ, కాళ్లతీపులూను.... మీ అమ్మ అయితేనే చక చకా అన్నీ చక్కబెడుతుంది!"

"ఊహూ... అమ్మ నాతో రావద్దు."

దెబ్బతిన్నట్లుగా వులికిపడింది సుశీల. దబ్బుమన్న శబ్దంతో సూట్‌కేస్ మూత పడిం దప్రయత్నంగా. తలెత్తి కూతురివేపు చూసింది.

చూపులు పక్కకి తిప్పకొంది శోభ.

"అదేంటే శోభా! ఇన్ని పనులొదులు కొని ఎంతో ఇదిగా అమ్మే స్వయంగా నీతో వస్తుంటే కాదంటావేమే పిచ్చిపిల్లా?"

"నీకిష్టం లేకుంటే పోన్లే అమ్మమ్మా. నేనొక్కర్తినే వెళ్తాను నాతో ఎవరూ రానక్కరలేదు !"

విసవిసా అక్కణ్ణించి వెళ్లిపోయింది శోభ.

అలాగే అచేతనంగా వుండిపోయింది కాసేపు సుశీల. ఆ తర్వాత సూట్‌కేస్ మూతతెరిచి తన బట్టలు పక్కనుంచి, తల్లి బట్టలందులో ఉంచేసింది.

"దానిష్టం అలాగే కానీ అమ్మా! అమ్మకన్నా అమ్మమ్మ దగ్గిరే అతిగారాబం! శోభ సంతోషం కంటే నాక్కావలసిందే ముంది?"

తేలిగ్గా నవ్వేసింది సుశీల. గబగబా కూతురి కొత్తకాపురానికన్నీ సర్దేసింది.

"శోభా.. .., రవికి టిఫిన్ పెట్టమ్మా! ఈలోగా నే కాఫీ రెడీచేస్తాను!"

ప్లేటు శోభ చేతికందించబోయింది సుశీల

"ఊహూ... నేనెందుకివ్వాలి? నువ్వో, అమ్మమ్మో ఇవ్వొచ్చుగా?"

"శోభా.... ఏమిటా అర్థంలేని మాటలు? నీ భర్తకు నువ్వు పెట్టడంలో తప్పేముంది?"

మందలించింది సీతమ్మ.

మారు మాట్లాడక గబగబా అక్కణ్ణించి వెళ్లిపోయింది శోభ.

ఆపై... మరి కాసేపట్లోనే ఆ గదిలోంచి, తనకు మాత్రం విన్పించేంత స్థాయిలో భర్తతో మట్లాడే శోభ గొంతు వినిపించింది సుశీలకు.

"కొత్త రూలే పెట్టిందో, కొత్త రోలే పోషిస్తుందో అమ్మ! ఆవిడ బిహేవియర్ నాకేం అర్థం కావట్లేదు."

బాధగా కళ్లొత్తుకుంది సుశీల. పోన్లే చిన్నపిల్ల అని సరిపెట్టుకుంది మళ్లీ.

ప్రేమించిన రవీంద్రతోనే పెళ్లయిన శోభ ఉత్సాహంగానే భర్తతో ప్రయాణమయ్యింది. కూడా అమ్మమ్మ ఉండటంతో మరే చింతా లేకపోయింది

అమ్మమ్మ మాటతో అమ్మ కాళ్లకు దండంపెడుతున్న కూతుర్నక్కున జేర్చుకుంది సుశీల.

అంతదాకా అంతబాధా అణుచుకుంటూ, కాపేర కుసుమాలైన సుశీల కళ్లల్లోంచి జలజలా కావేరీ జలాలు జాలువారాయి శోభ తలపై శోభనాక్షతలుగా.

"పతికనుకూలవతివై, ప్రేమపాత్రురాలివై, మాతృమూర్తివై చల్లగా వర్ధిల్లమ్మా!"

మనసారా కూతుర్ని ఆశీర్వదించిందామె.

ఆ రెస్పాన్స్ మాత్రం శోభ కళ్లల్లో కనిపించక కాస్త కలవరపడిందా కన్నతల్లి హృదయం. అయినా అంతలోనే సరిపెట్టుకుందామె కన్నతల్లి గనుకే! కావల్సింది బిడ్డ శ్రేయస్సు గనుకే!

* * * *

"రవీంద్ర చాలా మంచివాడు. చిలకాగోరింకల్లా మీ సంసారం చూడముచ్చటగా వుందమ్మా! మీ అన్యోన్యత చూస్తే మీ అమ్మ ఎంత ముచ్చటపడుతుందో? ఒక్క ఉత్తరం ముక్కైనా వ్రాయలేదమ్మా అమ్మకు? వెంటనే వ్రాసెయ్ మరి...!"

"తొందరేం లేదులే అమ్మమ్మా!"

"అమ్మకుత్తరం వ్రాయటానికి ఆదుర్దా ఉండాలి కాని, అనాసక్తత ఎందుకే? ఆమె, నీకోసం అంత ఆరాటపడుతుంటే నువ్వేమో చిరాకు పడుతున్నావ్..."

జవాబివ్వలేదు శోభ.

"ఇంతకీ శోభా..." అంటూ ఏదో అడగబోయిన సీతమ్మ వక్కింటామె రాకతో మాట మార్చేసింది.

"మేం గుడికెళ్తున్నాం. ఈలోగా అమ్మకి లెటరు వ్రాసి పోస్టుచేసెయ్ శోభా. ... మర్చిపోకు!" అంటూ బయల్దేరింది సీతమ్మ.

"అమ్మమ్మ కోసమైనా వ్రాయాలి తప్పదు !" అనుకుంటూ కాగితం, కలం అందుకుంది.

"అమ్మకి .." అంటూ ప్రారంభించేంతలోనే అంతరంగింలో అంతులేని ఆవేశం..... ఉక్రోషం!

"హు.. అమ్మ! కన్నకూతురి సరదాలూ, కోరికలూ, కలలూ, నిలువునా సమాధిచేసే తల్లీ ఓ తల్లేనా? బిడ్డ ఆనందాన్ని చూడలేని అమ్మ ఓ అమ్మేనా?"

ఆమె పెదవులు కంపించాయి.

ఆమె చేసిన పనులన్నీ ఒక్కొక్కటిగా జ్ఞాపకం వస్తూంటే మనసు చేదు తిన్నట్లుగా అయిపోతుంది. అమ్మంటే కలిగే ఆ స్పందన స్తబ్దమవుతూంది తనలో. అవును! తనకూ, రవీంద్రకూ మధ్య అడ్డుగోడలా నిలిచిన అమ్మను తను క్షమించలేదు గాక క్షమించలేదు.

రెండు పళ్లమధ్య కింది పెదవి నలిగిపోయింది.

రవీంద్రతో తనపెళ్లిమధ్యే జరిగిపోయినా మానసికంగా ఏనాడో జరిగిపోయింది. తను ఎస్సెస్సీలో, అతను ఇంటర్‌లో ఉన్నప్పుడే! తన తండ్రికి జబ్బుచేసినప్పుడు, సంపాదనేమీ లేదని తన పెళ్లి గురించి బెంగపడినప్పుడు.. ఆయన క్లోజ్


కె. వీణారెడ్డి

ఫ్రెండ్, తమ ఎదురింట్లో వుండే రంగారావుగారు నాన్నకు మాటిచ్చారు.... కాసీ కట్నం లేకుండా తన కొడుకు రవీంద్రకు తన్ను చేసుకుంటానని. రవికీ తనకూ ఒకరంటే ఒకరికెంతో ఇష్టం. డిగ్రీ పూర్తయ్యాకే పెళ్లని పెద్దలనుకున్నారు. రెండు కుటుంబాల మధ్య అనుబంధం బలపడిందింకా! నాన్నగారున్నంతవరకూ ఏ ప్రాబ్లమూ లేదు. కాని ఆయన పోయాకే, అంతా అమ్మదే పెత్తనమయ్యాకే మొదలైంది కక్కాలేక, మింగాలేక అన్నట్టి బాధ తనకు.

తనకోసం రవి ఎప్పుడింటికొచ్చినా ఏదో సాకు చెప్పి పంపేది .. లేదూ.. తనే బాతాఖానీ వేసుకొనేది! టీ. కాఫీ... చివరికి మంచినీళ్లు కూడా తనే ఇచ్చేది.

ఎంతో ఉత్సాహంగా రవీంద్ర వొచ్చి 'ఆంటీ శోభ లేదా?' అంటే లేదనేది. ఇంట్లోనే ఉన్న తనకంతా వినిపించేది. ఏడుపొచ్చేది.

"అమ్మా... రవి నేను సినిమాకు వెళ్తాం" అంటే ససేమిరా అనేది.... లేదా తనూ తయారయ్యేది. గాలితీసిన బెలూన్లా అయ్యేది తన పని.



"ఆంటీకి నేనంటే ఇష్టం లేదా శోభా!" అనడిగే ఆస్కారం రవికెప్పుడూ రాలేదు. కారణం... రవి ముందు అన్నీ తానే అయి తిరిగేది అతడి ఇష్టా ఇష్టాలన్నీ తనే పట్టించుకొనేది ఎంతో ఆప్యాయత కురిపించేది.

"ఆంటీ.... శోభ లెక్కల్లో పూర్! మ్యాథ్స్‌లోని కొన్ని ట్రిక్స్ టీచ్ చేయాలి! క్లాసెస్ తీసుకోనా?" అని రవి అడిగితే వొప్పుకుంది. అమ్మయ్య అనుకొంది తను. కాని క్లాస్ జరుగుతున్నంతసేపూ ఎంచక్కా ఎదురుగానే కూర్చొనేది! తన ఉత్సాహమంతా హుష్‌కాకి అయ్యేది!

ఎగ్జామ్స్ ముందు కర్సి స్టడీ చేసుకుంటూ ఉంటే కాఫీలు, టీలు అందించేది గాని అస్తమానం తన ఉనికిని ప్రదర్శిస్తూ ఆ దరిదాపుల్లోనే మసులుతూ ఉండేది.



బయటెక్కడయినా కలుసుకుందామని అనుకున్నా సవాలక్ష ఆరాలతో, అమ్మ పెట్టే ఆటంకాలతో ప్రోగ్రాం అంతా అప్ సెట్ అయిపోయేది.

ప్రేమించుకున్నవాళ్లం, పెళ్లిచేసుకోబో తున్నవాళ్లం కదా రవితో నన్ను తిర గనిచ్చేది కాదు. తగుదునమ్మా అంటూ అన్నిటికీ తనే రవీ... రవీ... అంటూ తయారయ్యేది. అనుకున్న ప్రతిదీ అమ్మ వల్ల అవరోధమై అంతులేని నిరాశతో అడు గడుగునా వుక్రోషం, బాధ పెనవేసుకునేవి తనలో.

అప్పట్నుండే అమ్మంటే ఒకలాంటి నిరాసక్తత, నిర్లిప్తత, తెలీని కోపం చోటు చేసుకున్నాయి. రవి చదువైపోయింది. ఉద్యోగం కూడా దొరికింది. తన పెళ్లి కూడా జరిగిపోయింది. అయినా ఆనాటి తమ సరదాల కన్నింటికీ పరదాలు వేసిన, కూతురి మనసు నడుగడుగునా నొప్పిం చిన అమ్మంటే తనకెలాంటి అనుభూతీ లేకుండా పోయింది. మనసు నిండా తెలీని వ్యతిరిక్తతే పేరుకుపోయింది.

శోభ చేతుల్లోని ఆ ఉత్తరం.... వ్రాయాల్సిన ఉత్తకాగితంగానే ఉండచుట్ట బడి చెత్తకుండీలో పడిపోయింది.

* * * *

"ఓహో రాజేశ్వరత్తయ్యా! బాగు న్నారా? బహునాళ్ల దర్శనం!"

అమ్మమ్మ పెళ్లినప్పట్నుండదోలా వున్న శోభకు ఆమె రాక రిలీఫ్‌గా అన్పించింది.

"మొన్న ఈ వూరొచ్చాను. మా ఫ్రెండ్ వాళ్లమ్మాయి పెళ్లికి. నువ్విక్కడే

# అమ్మ పొరబాటు

ఉన్నావని తెలిసింది. కలవకుండా ఎలా ఉంటాను?" అంటూ లోపలికొచ్చిందామె.

కాసేపు మాటా మంతీ సాగింది.

"అన్నట్లు అత్తయ్యా. . సంధ్య ఇంకా అండమాన్‌లోనే ఉందా? ఉత్త రాలవీ వ్రాస్తుందా? వెరీ ఇంట్ర స్టింగ్ లేడీ! ఒక్కసారి పరిచయమైన వాళ్లు లైఫ్‌లాంగ్ మర్చిపోలేనంతటి కలు పుగోలు మనిషి. ఏమైనా కబుర్లుంటే చెప్పండి అండమాన్ అమ్మాయి గురించి! ఒక బాబని విన్నాం!"

రాజేశ్వరికి కాఫీ అందిస్తూ అడిగింది శోభ నవ్వుతూ.

శోభా... నువ్వన్నట్లు సంధ్య ఇంకా అండమాన్‌లోనే వుంది. దాని ఉద్యోగంపై అది బ్రతుకుతూంది.

"తనూ జాబ్ చేస్తుందన్నమాట. వెరీగుడ్! ఇద్దరి జీవితాల్లాగే ఇద్దరి జీతాలూ ఒకటైతే ఇంకేం? సాఫీగా సంసా రయాత్ర సాగుతుంది."

"లేదమ్మా... జీతం ఒక్కదాందే! జీవితమూ ఒక్కదాందే"

"అదేంటత్తయ్యా... నీ అల్లుడు కూతురు కల్సి లేరా?"

"అసలు అల్లుడే లేకుంటే...."

"ఏదైనా యాక్సిడెంటా? పెళ్లయిన ఎన్నాళ్లకి?"

"పెళ్లీలేదు, అల్లుడూ లేడమ్మా...."

"అంటే సంధ్య ఇంకా కుమారి గానే..."

"ఔనమ్మా!"

"మరైతే అందరితోనూ మీరెందుకలా చెప్పారత్తయ్యా? ఆ ఇద్దరిదీ అనుకోకుండా జరిగిపోయిన ప్రేమ వివాహం! పెద్దల కిష్టం లేని విషయం గనుక పెళ్లైన మరుక్షణం అబ్బాయి అమ్మాయిని అండమాన్ తీసు కెళ్లాడు అని!"

"చెప్పాలంటే చాలా కథ ఉందమ్మా!"

"ఫర్వాలేదు చెప్పండత్తయ్యా! కోరి నవాణ్ణి రిజిస్టర్ మ్యారేజి చేసుకొని, భర్తతో అండమాన్ వెళ్లిపోయిన సంధ్య హాయిగా, ఆనందంగా కాపురం చేసు కుంటుందనే అందరం అనుకుంటున్నాం! కాని... ఇలా... అసలేం జరిగింది?"

"సంధ్యంటే మాకెంతో గారాబం! ఏదడిగినా కాదనేవాళ్ళం కాదు మేము. ఫ్రీబర్డ్‌లా సరదాగా తిరిగే తత్వం దానిది. ఇంటర్‌లో ఉండగా ఒకబ్బాయిని ప్రేమిం చానంది. పెళ్లి చేసుకుంటాడంది. అత డితో ఫ్రీగా తిరిగేది సంధ్య. కాబోయే దంపతులేగా, కాదంటే బాధపడుతుంది సంధ్య అనుకుని మేమూ పెద్దగా పట్టించు కోలేదు. సంధ్యను తప్పక పెళ్లిచేసుకుంటా నని, ఆమె లేందే తను బ్రతకలేనంటూ అబ్బాయికూడా మాటివ్వటంతో -"

"ఓహ్ మమ్మీ... ఫ్రెండింటికి వెళ్లిరా వాలంటేనే ఛాందసులైన పేరెంట్స్ నుండి పర్మిషన్ దొరకదు మా ఫ్రెండ్స్ కొంద రికి. అలాంటిది మీరు నన్నింతలా అర్థం చేసుకొని నా ఎంజాయ్‌మెంట్ కాటంకం కల్గించటం లేదంటే రియల్లీ యూ ఆర్ కల్చర్డ్ పర్సన్స్! ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ!"

అంటున్న సంధ్యను చూస్తూ... "అందరిలా కాదు మేము, మా అమ్మా యిని కొందరిలా అబ్బాయిలాగే పెంచు తున్నాం" అనుకునేవాళ్లం!

"అంటే.... ఆపై...?"

"ఆపై.... అంటే... ఇంకేముం దమ్మా? అందరబ్బాయిల్లాగే ఆ పిల్లాడు కూడా మాయ మాటల్తో సంధ్యను లోబ ర్చుకున్నాడు. తన కోరిక తీరగానే, చదువు పూర్తవగానే చెప్పా పెట్టక మాయమ య్యాడు. అతికష్టంమీద ఆ పిల్లాడి అడ్రసు కనుక్కొని తల్లిదండ్రుల్ని ప్రాధేయపడ్డాం! అయినా వాళ్లన్నదొక్కటే మాట... అంత ఫ్రీగా తిరిగి పెళ్లికాకుండానే తల్లి కాబో తున్న ఆమె కడుపులోని బిడ్డకు తండ్రి


"వాణీ! మనమిద్దరం ఇలా గుట్టుగా గుళ్ళో పెళ్ళి చేసుకున్న విషయాన్ని కొంత కాలం వరకు గోప్యంగా ఉంచాలి మూడో మనిషికి తెలియకూడదు," అన్నాడు ఆనంద్

"సరే . ఐతే, మనమిప్పుడు తిన్నగా సునీత ఇంటికి ఓ సారి వెళ్ళాలి," అంది వాణి.

"ఎందుకు?" గాభరాగా అడిగాడు ఆనంద్

"నిన్ను ఏ చవట చేసుకుంటాడే- అని సునీత చాలా సార్లు అనేది ఇప్పుడేమంటుందో చూద్దాం." అంది వాణి

జి.వి.జి.



మా వాడొక్కడేనన్న గ్యారంటీ ఏముంది" అని!

"ఎంత దారుణం...?"

గుండెపై చేయి వేసుకుంది శోభ. ఆమె గుండె పొరల్లో మెల్లగా ఏదో కదలిక.

"ఆ తప్పంతా సంధ్యది కాదు... ఆ అబ్బాయిదీ కాదు.... వాళ్ల పెద్దవాళ్లదీ కాదమ్మా శోభా..."

బాధగా ఎటో చూస్తూ అంది రాజేశ్వరి.

"అంటే అంటీ...."

"ఆ తప్పంతా మాదే!"

"మీదా..?"

"అవునమ్మా.... తెలిసీ తెలీని వయసులో, వయోసహజమైన ఆకర్షణలో, అవగాహన లోపించిన, లోకమే రంగుల వలయంగా మోహించిన, కలల మయంగా ఊహించిన ఆ స్టేజిలో... స్వేచ్ఛ పేరుతో ఆడపిల్ల అదుపు తప్పకుండా, అనుభవజ్ఞులైన పెద్దల హద్దు ఆదిలోనే వుండాలని మర్చిపోయిన మూర్ఖులం మేము. అడుగడుగునా ఆ వయసులోని అమ్మాయిల గురించి పట్టించుకొని వారి భద్రతకై పాటుపడాలన్న ఇంగితం కోల్పోయినవాళ్లం తల్లీ! మా గుడ్డి నమ్మికకూ, మా నిర్లక్ష్యానికీ మా బిడ్డబ్రతుకు మోడువారిందమ్మా!"

దుఃఖంతో నిండిందామె స్వరం.

"అంటే ఇప్పుడు సంధ్య...?"

"మా చెల్లెలు ఫ్యామిలీ అండమాన్‌లో ఉంది. సంధ్య నక్కడికే పంపించాము. అబార్షన్‌కు ఒప్పుకోలేదు. ఓ చిన్నపాటి జాబ్ చేసుకుంటూ తండ్రి లేని బిడ్డకు తల్లిగా బ్రతుకీడుస్తుందమ్మా! నిన్నటి నిరాశే నిండిన బిడ్డ కళ్లల్లో రేపటి ఆశ ఏముందో ఆ దేవుడి కెరుక! ఇది లోకానికి తెలీని సంధ్య గురించిన చేదునిజం శోభా!"

కళ్లొత్తుకుంది రాజేశ్వరి.

"హాయిగా, ఆనందంగా వుందనుకొన్న సంధ్య జీవితంలో ఇంతటి విషాదం దాగుందా?"

"ఆ విషాదమనే విషం దానిచేత తాగించింది మా చేతులేనమ్మా! అది లోనే దాన్నదుపులో వుంచి పెంచగల్గితే ఇలా జరిగుండేది కాదు. ఇదంతా స్వయంకృతాపరాధం! కాదంటావా శోభా?"

జవాబివ్వలేదు శోభ.

"పాలూ నీళ్లూ తెలీని, మోసం దగా గ్రహించలేని, పైపై మెరుగులకే పైపైకి ఎగిసి గాల్లో తేలిపోయే ఆ వయస్సు ప్రభావం అదని, దాని పర్యవసానమెలాంటిదో ముందే గ్రహించి ముందు జాగ్రత్త వహించాల్సిన మా బాధ్యత విస్మరించాము. తేనె పూసిన కత్తిలాంటి ఆ వయసు మాయలో పడి, ఆడా మగా ఆకర్షణకు లోబడుతుంది యువతరం! ఆ సాన్నిధ్యంలో ప్రకృతిపరమైన వయసు తొందరకు గురైన, క్షణికావేశాలు అతి సహజాలు! కానీ... ఆపై.... అవకాశవాదియైన అబ్బాయి తప్పుకుంటాడు. పెళ్లి పేరుతో మోసపోయిన అమ్మాయి మాత్రం పేగు తెంచుకొని బిడ్డకు జన్మనివ్వాల్సుంటుంది!"

బాధగా కేసేపలాగే వుండిపోయింది రాజేశ్వరి.

"శోభా... నేనోమాటడుగుతాను నిజం చెబుతావా?"

తలూపింది శోభ.

"షుగర్‌కోటెడ్ బిళ్లల్లాంటి ఆ స్వేచ్ఛా సరదాల్ని అదుపులో ఉంచుతూ, అయిష్టమైనా సరే రోగానికి మందులాంటి చేదు మాత్రలవంటి వాస్తవదృక్కుల్తో చెలియలికట్టలాంటి సున్నితమైన అవధులేర్పరచి వయసు అల్లరులక్కాస్త గిరిగీసి బిడ్డల్ని కాపాడుకోవాలనే జ్ఞానం లేకపోయిన మేము నిజమైన కన్నవాళ్లం కాదంటే నువ్వేమంటావ్?"

దీనమైన ఆమె ముఖంలోకి చూసి చప్పున తలదించేసుకుంది శోభ.

"ఫర్వాలేదు శోభా... చెప్పు! తోటకూరకాడ నాడే అన్నట్లు అమ్మాయి నదుపులో ఉంచుకోగల్గుంటే కన్నవాళ్ళమైన మాకీ గుండెకోత వుండేది కాదు! ఆ పొరపాటు మాదేకదా?"

శోభ అంతరంగంలో ఆలోచనా తరంగాలు.

"మరిచిపోయిన మా బాధ్యతలోని ఆ నాల్గునాళ్ల స్వేచ్ఛ నా బిడ్డకు శాశ్వతంగా నాల్గురాళ్ల ధాటిగా అవుతుందని అనుకోలేదు. ఆ పాపం, ఆ శాపం అంతా మాదే కాదూ?"

శోభ కళ్లముందు ఏవేవో గతస్మృతులు లీలగా....

"పసి వయసులో బిడ్డ చాక్లెట్ కోసం మారాం చేయగా, ఓ. కే. చేయగా... మా అమ్మ మంచిది అనిపించుకుంటాము. కానీ యుక్త వయస్సులో మాత్రం 'మా అమ్మ చూపిన దారి మంచిది' అనుకునేలా చేయాలి !"

"నిజమే అంటీ.... లోకం తెలీని,

న్యాయ పతి రమేష్‌బాబు, హైదరాబాద్

ఇండియాలో డాక్టర్లపై నమ్మకం లేకనా ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎం.పి.లు అమెరికాలో ఆపరేషన్లు చేయించుకుంటున్నారు?

* వసతి వుంది కనుక- వెడుతున్నారు. ఏ మాత్రం అవకాశం యిచ్చినా! దేశంలో చికిత్స లభ్యమయ్యే సందర్భాలలో -ఎవరూ పరాయిదేశం చికిత్స కోసం వెళ్ళకూడదని రూలింగిస్తారు- మనలాంటి సామాన్యులు అనవసరంగా విదేశీ మారకం వేస్టు చెయ్యకుండా!!

బి. రమేష్‌బాబు, ప్రత్తిపాడు

నేటి రోజుల్లో మంచివాళ్లకి ఎక్కువగా కష్టాలు వస్తున్నాయి కదా. ఎందువలన అంటారు?

## ప్రశ్నావళి

### — కె. రామలక్ష్మి

* ఎందువల్లేమిటయ్యా బాబూ - మంచితనం ఓ మంచి గుణంటయ్యా! ఈ రోజుల్లో దేవుడు కూడా- మంచివాళ్లనే పరీక్షకు పెడతాడు- చెడ్డవాళ్లకు భయపడతాడు. అది లోకనీతి- అంతే.

డి. రామారావు, విజయవాడ

చాలా మంది డబ్బుతో సాధించలేనిదేమీ వుండదు అంటాయి. దీన్లో సత్యం వుందా కె.రా. గారు.

* డబ్బుంటే సాధ్యంకానిదేం వుండదన్న అభిప్రాయం కలవాళ్లు. డబ్బు కోసం ఏదైనా చేస్తారన్న దానికి- ఆధారాలు!

అందరినీ తృప్తి పరచడం సాధ్యమేనంటారా?

* ఎందరినని కాదు ప్రశ్నించుకోడం- ఎవరినని అనేవాడు మా పెదమామయ్య. సంఖ్యకాదు ముఖ్యం.

O

# వెండితెర-బుల్లితెర

## అందాలనటిరేష్మా

చిత్ర సీమలో కలకాలం నిలువ గలుగుటకు, అర్ధనగ్నంగా నటించటం ప్రథమ సోపానంగా కొంత మంది తారలు భావిస్తున్నారు. ఈ రకంగా నటించుట వల్లనే అవకాశాలు వెంట వెంటనే వస్తాయని మరికొంత మంది తారలు భ్రమిస్తుంటారు. కాని రేష్మాసింగ్ ఈ తరహా పాత్రలకు గాక నటిగా గుర్తింపు ఉండే పాత్రలను చేయుటకే ప్రాధాన్యత నిస్తాను అంటోంది. "గుల్ గుల్షన్ గుల్ఫాం" సీరియల్‌లో పరీక్షిత్ సహానికుమార్తెగా నటిస్తున్న ఈ తారను ప్రేక్షకులు అంత తేలికగా మరిచిపోలేరు. అందాలను సమపాళ్ళలో పుణికిపుచ్చుకున్న రేష్మాకు చిత్రావకాశాలు మెండుగానే వస్తున్నాయట! వస్త్ర ధారణలో ఎబ్బెట్టుగా ఉండే విధమైన పాత్రలను నిరాకరిస్తోందని, మంచి నటనను కనబర్చగలిగే నిండైన పాత్రలకే అంగీకారం తెల్పుతోందనితెలుస్తోంది.

## నిలద్రొక్కుకుంటున్నమాధవి

నటన పరంగా సామర్థ్యం గల నటిగా మాధవిని ప్రేక్షకులు గుర్తించినా, ఈ తారకు అదృష్టం కలసి రాలేదనే అనుకోవాలి. శ్రీదేవి, జయప్రదల తర్వాతి స్థానం లోకి వచ్చే అవకాశాలు వచ్చినట్లే వచ్చి జారి పోవటం కాస్త కృంగదీసినా అసంతృప్తి చెందకుండా తన ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. "ఏక్ దూజేకేలియే" తర్వాత చిత్రాలు అంతంత మాత్రంగా నడిచాయి. కాని ఈ మధ్యకాలంలో తయారైన చిత్రాలలో "అగ్నిపథ్"లో అమితాబ్ సరసన మంచి



పాత్ర దొరికింది కదా అని సంతోషించింది మాధవి. కాని ఎడిటింగ్ టేబిల్ పై మంచి సీన్లు అన్నీ తీసివేయటంపై చాలా నిరాశ చెంది, భవిష్యత్తు గురించి ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## దాదా కొత్త చిత్రం

మరాఠీ సినీరంగంలో దాదాకొండ్కె గురించిన సంచలనాలు ఎన్నో జరిగాయి. ఈ నటుడి ప్రతి చిత్రాన్ని విమర్శకులు దుమ్మెత్తిపోస్తూ ఉండటం, ఆ తర్వాత అదే చిత్రం విజయవంత మవటం సాధారణమై పోయింది. దాదా చిత్రాల్లో అసభ్య దృశ్యాలు, ద్వంద్వార్థ సంభాషణలు, స్త్రీలను కించపరచే సన్నివేశాలు అధికంగా ఉంటాయని విమర్శకులు పేర్కొంటుంటారు. అంతేకాదు చిత్రాల పేర్లు కూడా అదే విధంగా ఉండటం మరింత ఆశ్చర్యకరం. దాదా తాజా చిత్రం "పాల్వా పాల్వీ" ఈ సంవత్సరపు హిట్ చిత్రంగా మహారాష్ట్ర లోని కుగ్రామాలలో కూడా విజయవంతంగా నడుస్తోందట.

సంపూర్ణ జ్ఞానం కలగని టీనేజ్ దాటనున్న ఆ స్థితిలో కన్నవాళ్లు బిడ్డల్ని కనిపెట్టుకునుండాలి! అదిమాత్రం అక్షరాలా సత్యం!"

"ఔనా తల్లీ... అయితే ఇదిగో ఈ ఉత్తరం ఒక్కసారి ఆమూలాగ్రంగా చదువమ్మా!"

బ్యాగ్‌లోనుంచి తీసిచ్చిందో కవరును రాజేశ్వరి. చదవసాగింది శోభ.

"రాజీ.....!"

దూరపు చుట్టానివైన నువ్వు నన్నెప్పుడు చూట్టానికొచ్చినా దగ్గర స్నేహితురాల్లా కన్పించేదానివి. బంధుత్వంకన్నా, స్నేహతత్వమే మనమధ్య బాగా నెలకొంది. ఆ క్లోజ్‌నెస్‌తోనే వోసారి... కాదు...కాదు... ఓ వందసార్లైనా నాతో అనుంటావు. కల్సినప్పుడెల్లా... శోభను లిమిట్స్‌లో ఉంచు సుశీ... నాలుగ్గోడల మధ్య దాపుకాదు, నాల్గునోళ్ల నడుమ నలిగే అపవాదుకన్నాడా కాదుగాని, నాల్గునాళ్ల బ్రతుకు పచ్చగా ఉండటానికీ, వయసున కాపు ఉండాలి. తల్లీ, తండ్రీ నువ్వే అయి

## అమ్మమా(బా)ట

కాపాడుకోవాలి... అంటూ అప్పుడప్పుడే గాయపడిన సంధ్య జీవితం గురించి నా ముందుంచావు. దాంతో నా జాగ్రత్తలో నేనుండక తప్పలేదు! విధి బలీయమో.... మరే కారణమో చెప్పలేం... ఒకవేళ రవీంద్రతోగాని శోభ పెళ్లి జరక్కపోయినట్లయితే ఏ నుయ్యో, గొయ్యో నా బిడ్డ చూసుకోవాల్సిన పరిస్థితి రాకూడదన్న నా ఆలోచనే శోభనేనాడూ హద్దులు మీరనివ్వలేదు.

బాల్యంలో తప్పటడుగులు తప్పించేది, యవ్వనంలో వయసు వొరవడిలోని తప్పటడుగుల్ని తప్పించేది అమ్మే.... ఆ అమ్మ కోరేది అమ్మాయి క్షేమమే!

రవి శోభ ఒకర్నొకరు అర్ధంచేసుకున్నారు. పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు నాకు రిలీఫ్‌గా ఉంది. కాస్తంత నవర్‌గా కూడా ఉంది శోభకు నాపై కోపంగా ఉన్నందుకు. పోన్లే రాజీ... తాత్కాలికమైన ఈ బాధకన్నా శోభ బ్రతుకు శాశ్వతానందమైనందుకు ఆనందంగా ఉంది. ఆ సంతృప్తి ఎంతో నిశ్చింత నాకు! వదికాలాలు శోభ పచ్చగా ఉండాలని కోరుకుంటున్నాను.

నీ బిడ్డగా చేజారిన బ్రతుకు, నా బిడ్డగా ఆదిలోనే భద్రపరచుకునే అవకాశం కల్గించిన నీలాంటి స్నేహమయి నా స్నేహితురాలైనందుకు ఎంతో అదృష్టవంతురాల్ని!

కృతజ్ఞురాల్ని రాజీ...

- నీ సుశి.

"అమ్మా !" ఒక్కసారిగా పిలుస్తూ దుఃఖభారంతో వివశురాలౌతూ సోఫాలో చతికిలబడిపోయింది శోభ.

"అంటీ... వెంటనే నేను అమ్మను చూడాలి! ఆమె పాదాలపై పడాలి. అమృత మందించే తల్లి మనను అనృతమనుకున్న నా మూర్ఖత్వం కరిగి నీరైపోగా ఆ కన్నీట ఆ తల్లి కాళ్లు కడగాలి! జన్మజన్మల క్షమ నర్థించాలి!"

బాధానందాల మయమైన శోభ హృదయం తల్లికోసం తాపత్రయపడిందన్నేళ్ల అనంతరం తొలిసారిగా!